

ఆర్థిక సహాయం అందజేత

బాలానగర్ : బాలానగర్ రెసిడెన్సియల్ పాఠశాల ఆవరణలో షఉస్ లేకుండా వాలీబాల్ ఆడుతున్న బాలికలను చూసి చలించి పోయిన మండల బీ ఆర్ ఎస్ నాయకులు బాలు నాయక్ ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో రెండో ఉమ్మడి మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమం లో బాలునాయక్,మండల పరిధి లో ఉన్నా గర్ల్స్ రెసిడెన్సియల్ పాఠశాల కు సంబందించిన బాలికలు ఆటలా డుతున్న తరుణంలో వారు మండుటెండలో కాళ్లకు షూ లేకుండా ఆడడంతో చలించి పోయి వారికీ 8000/రూపాయలు అర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ఏవియన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

నవతెలంగాణ - రాజాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఒక్క టీచర్ పోస్టులను కూడా భర్తీ చేయకుండా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవియన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు శనివారం రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె శేఖర్, బీజేవైఎం నాయకులు ఆదిత్య, తక్కినపల్లి రాజు, అల్లే మధు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

సర్వం సిద్ధం

మహబూబ్ నగర్-రంగారెడ్డి ,హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే అధికారులు పూర్తి చేశారు. మొత్తం 29,720 ఓటర్లకు గాను 137 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 126 మెయిన్ పోలింగ్ స్టేషన్లు ఉండగా, 11 అదనపు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొత్తం 29,720 ఓటర్లలో, పురుషులు 15,472, స్త్రీలు 14,246, ఇతరులు ఇద్దరు.

- బరిలో 21 మంది అభ్యర్థులు
- మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీకి నేడు ఓటింగ్.
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు.
- యూటీఎఫ్ నాయకులు మాణిక్ రెడ్డి గెలిచే అవకాశం



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ జిల్లాలో 15 పోలింగ్ స్టేషన్లు, నాగర్ కర్నూల్ 14 పోలింగ్ స్టేషన్లు, వనపర్తి 7 పోలింగ్ స్టేషన్లు, జోగులాంబ గద్వాల్ 11 పోలింగ్ స్టేషన్లు, నారాయణ పేట్ 5 పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 52 పోలింగ్ అధికారులు అవసరమైన సిబ్బందిని నియమించారు. మొత్తం 52 పోలింగ్ కేంద్రాలు కాగా, ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి 52 పీవోలు, 70 పీపీవోలు, 100 ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 593 మందిని నియమించగా అందులో 146 మంది రిజర్వ్ 29 మంది పీవోలు, ఏపీవోలు 30 మంది, పోలింగ్ పర్సనల్ 87మంది రిజర్వ్ గా ఉన్నారు. నాగర్ కర్నూల్ లో 14 పోలింగ్ కేంద్రాలు కాగా 1822 ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 120 మంది సిబ్బంది విధుల్లో ఉంటున్నారు. మహబూబ్నగర్లో 3,461 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిలోని వైన్ షాపులను శనివారం సాయంత్రం 4 గంటల నుంచి సోమవారం సాయంత్రం 4 గంటల వరకు మూసేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆబ్కారీ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. నిబంధనలు అతిక్రమిస్తే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఉద్యమ నాయకుడు పాపన్న గారి మాణిక్ రెడ్డి

బరిలో ఉన్న 21 మంది అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాన్ని హోరెత్తించారు. ముఖ్యంగా టీఎస్ యూటీఎఫ్ నుంచి బరిలో ఉన్న పాపన్న గారి మాణిక్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయ హక్కులు విధుల విషయంలో యూటీఎఫ్ నుంచి అనేక సేవలు నిర్వహించారు. విద్యారంగంపై పాలకులు పెడుతున్న ఖర్చు విషయంలోనూ ఆయన అనేక ఉద్యమాలు చేపట్టారు. ముఖ్యంగా బడ్జెట్లో నిధులు పెంచడం ద్వారా విద్యారంగాన్ని కాపాడాలని ఆయన అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు ఈయన ఎమ్మెల్సీగా గెలిస్తే విద్యారంగ సంక్షేమంతో పాటు అనేక హక్కులు చేకూరుతాయని ఉపదేసంఘాలు అంటున్నాయి. ఉపాధ్యాయ సంఘాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి తమకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఉపాధ్యాయుల ఇంటింటికి వెళ్లి మరీ గెలిపించాలని అభ్యర్థించారు. నిజానికి ఈ ఎన్నికలకు రాజకీయపార్టీలతో సంబంధాలు లేకపోయినా.. కేండిడేట్ల క్యాంపెయిన్ మాత్రం వాడివేడిగా సాగింది. సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరుగుతుంది. 16వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో కౌంటింగ్ ఉంటుంది.

తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకే ప్రాధాన్యం

- మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సతీమణి వి. శారద



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాల్లో మొదటి ప్రాధాన్యం మహిళలకే ఇస్తోందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ గారి సతీమణి వి. శారద తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మోనప్ప గుట్ట, మోనేశ్వర స్వామి దేవాలయ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... ప్రభుత్వం అందించే రెండు పడకల గదుల ఇళ్లను కూడా మహిళల పేరిటే ఇస్తున్నారని, ఇటీవల ప్రవేశపెట్టిన సొంత ఇంటి నిర్మాణ పథకానికి కూడా గృహలక్ష్మి పేరు పెట్టారని ఆమె వెల్లడించారు. ఎక్కడ లేని విధంగా ఒంటరిగా ఉన్న మహిళలకు కూడా ప్రభుత్వం ఒంటరి మహిళ పేరిట పింఛన్ అందిస్తోందని, మహిళలకు ప్రభుత్వ సహకారానికి ఇవన్నీ నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందున్నారని, ఏ అంశంలోనూ తక్కువ కాదని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు రుణాల సాయంతో సొంత కాళ్లపై నిలబడి ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఒక గృహిణి తన పిల్లలను చిన్నప్పటి నుంచి ఎంతో క్రమశిక్షణతో పెంచి ప్రయోజకులను చేయడం ద్వారా తన కుటుంబానికే కాకుండా మొత్తం సమాజానికి ఒక మంచి పౌరులను అందిస్తున్న ఘనత లభిస్తుందని శారద గారు తెలిపారు. పిల్లలను ప్రయోజకులను చేస్తే ఆ ఘనత తల్లికే ఎక్కువ అని ఆమె అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహిళలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు జ్యోతి, మహిళా మండలి సభ్యులు తాటి లక్ష్మి, సుజాత, రమాదేవి, యాదమ్మ స్వప్న, మాలతి, సరోజ, సహేరా, విమల, వసంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు



మహబూబ్ నగర్ : కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగ్గవచ్చని డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా క్లబ్ ఫౌండర్, చీఫ్ సాలంబిన్ ఉమర్ అన్నారు. డ్రాగన్ కరాటే షోటోకాన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని జేఆర్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభాఆధారంగా వివిధ బెల్టులు అందజేశారు. అనంతరం జిల్లాస్థాయి కరాటే చాంపియన్షిప్ నిర్వహించారు. సాలంబిన్ ఉమర్ మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్సకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్సో రాణించే వారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కోరారు. డ్రాగన్ షోటోకాన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల నుంచి విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రేడింగ్ పరీక్షలో 300 మంది విద్యార్థులు పాల్గొనగా 160 మంది ఎల్లో, 50 మంది గ్రీన్ బెల్టు, 20 మంది ఆరెంజ్, 35 మంది బ్లూ బెల్టు, 12 మెరూన్, 29 బ్రౌన్, ఆరుగురు బ్లాక్ బెల్టులు పొందినట్లు తెలిపారు. కరాటే చాంపియన్షిప్ ఆయా విభాగాల్లో స్వప్న, కృష్ణవేణి, మహేశ్వరి, అనూష బంగారు పతకాలు, పవిత్ర. ప్రవళిక, శిరీష, అనసూయ రజత పతకాలు, ఆర్ వైష్ణవి, అనిత, రాధిక, స్వప్న, తిరుపతమ్మలు కాంస్య పతకాలు సాదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు, చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ అమ్రేష్, డ్రాగన్ షోటోకాన్ కార్యదర్శి షేక్ అబ్దుల్ సలాం, మాస్టర్లు సలీం, ఎస్ కే.మోసీన్, మౌనిక, శేఖర్, కె.వెంకటేశ్, అఖిల, అర్పాత్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు నాయకుల పరామర్శ

నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కొత్రతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ హన్యానాయక్ మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బీఆర్ఎస్ యూవనేత చించోడ్ అభిమన్యు రెడ్డి , సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నేడు కలెక్టరేట్ ముందు వంటావార్పు

నవతెలంగాణ - మహబూబ్ నగర్ /గండీడ్

జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని సోమవారం కలెక్టరేట్ ముందు వంటావార్పు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు.ఆదివారం రోజు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ ,గండేడ్ మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్మికులను సందర్శించి, వారి సమస్యలను తెలుసుకొని. వారికి రావాల్సిన పెండింగ్ జీతాల గురించి వివరించి నారు. సోమవారం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు హాజరు కావాలని కోరారు. వారాంతపు సెలవులు కూడా అమలు చేయడం లేదని. చావులకు పేరంటాలకు అత్యవసర సెలవులు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరారు. సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే వంటావార్పు కార్యక్రమాలకు మహ్మదాబా దాబాద్, గండేడ్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికు లందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. వారు పిలుపు నిచ్చారు. ఇందులో ఆంజనేయులు, కేశవులు, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ క్వారీ తవ్వకాలను నిలిపివేయాలి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తూర్పు గుట్ట మైనింగ్ తవ్వకాలను వెంటనే నిలిపియాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం.89 రైతుల భూముల దగ్గర కొన్ని రోజులుగా కురుమూర్తి స్వామి గుట్టకు నవ్వుతున్న మైనింగ్ క్వారీ తవ్వకాలు నిలిపివే. నిలిపివేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షలో ఐదో రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలను ఉద్దేశించి ఆ సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రైతులు చేస్తున్న దీక్ష న్యాయబద్ధమైందని ఈ దీక్ష రైతుల ఫలించేంతవరకుని అన్నారు మైనింగ్ మాఫియా రైతుల మధ్య చిచ్చు పెడుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్న ఎలాంటి భయభ్రాంతులకు బెదుర కుండా రైతులు గత ఐదు రోజుల నుండి టెంట్ వేసుకొని వేసుకొని సుకొని దీక్షలు వేసుకొని దీక్షలు చేస్తున్నారని అన్నారు తక్షణమ్వేం మైనింగ్ అధికారులు అమ్మపూర్ లో రైతులు చేస్తున్న దీక్ష దగ్గరికి వచ్చి మైనింగ్ నిలిపి వేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు లేని పక్షాన అమ్మపూర్ రైతులతో కలిసి ప్రజా సంఘాలను కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయం వరకు పాద యాత్ర నిర్వహిస్తామని వారు హెచ్చరించారు . కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు. రవీంద్ర ,వ్యవసా కార్మికక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఖాదర్ . కురుమూర్తి పార్టీ కాంగ్రెస్ చుట్టుపక్కల రైతులు మద్దతు తెలిపారు. నాయ కులు గాండ్ల శేఖర్ అధ్య క్షుడు వినోద్ కుమార్ , అంజన్న,మైబూస్ శాంతమ్మ లక్ష్మి లు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

- కోట్లు ఖర్చు పెడుతున్న జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సేవలు ప్రశంసలు అందుకుంటున్నాయి.ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని వెళ్ళండ ఆమనగల్ కడతాలా మాడుగుల తలకొండపల్లి కల్వకుర్తి వంగూరు చారగొండ తదితర మండలాల పరిధిలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కోట్లు ఖర్చుపెట్టి పేదలను ఆదుకుంటున్నారు. తలకొండపల్లి మండల పరిధిలో 1000 ఇండ్లకు పైగా నిరుపేదలకు ఉచితంగా నిర్మించి ఇచ్చారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ కనీస మౌలిక సదుపాయాలు చేరలేదు.

తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పడకల గదుల నిర్మాణం చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న విద్య వైద్యం ఆవాసం వటి మౌలిక వసతులపై దృష్టి పెట్టడం లేదు. అందుకే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు విద్య వైద్యం ఆవాసం రోడ్లు డ్రైనేజీలు తదితర ప్రధాన రంగాలపై దృష్టి సారించారు. పక్షం రోజులుగా పెళ్ళంట మండలంలో అనారోగ్యాల బారిన పడిన వృద్ధులు పిల్లలు మధ్య వయసుకులకు వైద్య సేవలు అందిస్తున్నారు. సొంత నిధులను ఖర్చు చేసి మందులను ఖరీదు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. శనివారం వెల్దండలో వందలాదిమందికి ప్రాథమిక చికిత్సలు నిర్వహించారు. దగ్గు మలేరియా బిపి షుగర్ వంటి రోగగ్రస్తులకు ప్రాథమిక చికిత్స అందించి మందులు అందజేశారు. రోగం తీవ్రత అధికంగా ఉంటే ప్రధాన ఆస్పత్రులకు వెళ్లాలని చెబుతున్నారు. సొంత నిధులు నీళ్లలా ఖర్చు చేస్తూ పేదలను ఆదుకోవడంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ పై చేయిగా నిలుస్తుంది.

ప్రజాసేవనే పరమావధి

ఉప్పల వెంకటేష్ ఉప్పర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

నేను ఎన్ని కోట్లు సంపాదించిన ప్రజలలో నా పేరు నిలబడదు. అందుకే నేను సంపాదించిన దాంట్లో సగభాగం పేద ప్రజల కోసం ఖర్చు చేస్తున్నాను. నా కొడుకులు ఇద్దరూ ప్రయోజకులుగా అయ్యారు. మా ప్రజా సేవలో వారు కూడా భాగస్వామ్యం అవుతున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం లో అనేక గ్రామాలలో మా ట్రస్టు సేవలు అందిస్తోంది. పాలకవర్గాలు విద్య వైద్యం ఉచితంగా అందిస్తే ప్రజలకు మారేలాంటి సంక్షేమ పథకాలు అవసరం లేదు.

సమాజంలో దేవుడు అందరిని సమానంగా చూడలేదు. అందుకే విద్యను సాధించడం ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రజలకు సేవలు అందించాలి. రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందేలా చూస్తే మనం ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలుస్తాము. పాఠశాలల లో ఉచిత తాగునీరు గ్రామాలలో సిసి రోడ్లు ప్రహరీ గోడలు పై చదువులు వెళ్ళడానికి ఉచితంగా ఫీజుల చెల్లింపులు చేస్తున్నాను. నేను చదివించిన వారిలో అనేకమంది ఇప్పుడు కలెక్టర్ స్థాయిలో ఉన్నారు. కొంతమంది అమెరికా జర్మనీ బ్రిటన్ వంటి ప్రాంతాలకు వెళ్లి సేవలందిస్తున్నారు. ప్రజలలో విశ్వాసం పొంది ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రజాసేవలు చేయాలని ఉంది. వ్యక్తిగతంగా ఎన్ని సేవలందించిన పరిమితమే. అందుకే ఎమ్మెల్యేగా గెలిచి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు పేదలకు సంక్షేమ పథకాలు నందేలా కృషి చేయాలని అనుకుంటున్నాను. ప్రజా సేవకులు ఎవరో ప్రజాకంటకులు ఎవరో ఈ ప్రాంత ప్రజలకు తెలుసు. నేను పది సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాను. వచ్చే ఎన్నికల్లో విజ్ఞులైన ప్రజలు మరోసారి ఆశీర్వదించి అభివృద్ధికి పట్టం కడతారని ఆశిస్తున్నాను.

పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రవినాయక్





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్ల కు తావివ్వకుండా పోలింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ ఆదేశించారు. ఆదివారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ నిర్వహణకు నియమించబడిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, పోలీస్ తదితర అధికారులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు వివిధ ఎన్నికలు నిర్వహిస్తున్నప్పటికీ ఏ ఎన్నికలకు ఆ ఎన్నికలలో ప్రత్యేకత ఉంటుందన్నారు. అందువల్ల ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ను ప్రారంభించాలని ,పోలింగ్ నిర్వహణలో ఆయా పోలింగ్ కేంద్రాలకు నియమించబడిన మొత్తం బృందం బాధ్యత వహించాల్సి ఉంటుందని, అదే సమయంలో ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇదివరకే శిక్షణ ఇవ్వడమే కాకుండా, హ్యాండ్ బుక్ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పూర్తిగా భద్రంగా ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆదివారమే పూర్తి చేసుకోవాలని, పోలింగ్ సకాలంలో ప్రారంభం కావాలని, అంతేకాక పోలింగ్ ముగిసే వరకు మొత్తం టీమ్ అక్కడే ఉండి సరైన విధంగా ఎన్నికల సామాగ్రిని సీల్ చేయడం, ఆ తర్వాత హైదరాబాద్లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాలని ఆదేశించారు. ఎక్కడ చిన్న పొరపాటు జరగవద్దని, ఎవరైనా ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నిబంధన మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అదనపు ఎస్పి రాములు మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు గాను విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, 5 రూట్లుగా విభజించినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని,ఇవన్నీ మండల కేంద్రాల్లోనే ఉన్నాయని, మొత్తం 3461 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారాణి ఇందులో 1881 మంది పురుషులు, 1580 మంది మహిళ ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డీఎస్పీ మహేష్, ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు ,తహసీల్దార్లు,పీఓ ,ఏపీఓ లు, సిబ్బంది ఉన్నారు.

జడ్చర్ల : నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు.ఆదివారం ఆయన జడ్చర్ల బి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల,మిడ్జిల్ మండల కేంద్రంలోని యూపీ ఎస్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆయన పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఎం ఎల్ సి ఎన్నికలు నిర్వహించాలని చెప్పారు.పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు,ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.కార్యక్రమంలో జడ్చర్ల తహసీల్దార్ లక్ష్మీనారాయణ,మిడ్జిల్ తహసీల్దార్ రాజీవ్ రెడ్డి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : ఉపాధ్యాయుల ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఆదివారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ నరసింహ తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కృష్ణారావు ఎస్సై జయప్రకాష్ తదితరులు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.

మహబూబ్ నగర్ : నేడు జరగనున్న హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్ జిల్లా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 147 పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. హబూబ్ నగర్ జిల్లాలోని 15 పోలింగ్ స్టేషన్లకు 12 రూట్లల్లో, 5 స్ట్రైకింగ్ ఫోర్సులు మరియు ఒక స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ తో మొత్తం 147 మంది సిబ్బందిని బందోబస్తు నియమించడం జరిగిందన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ టౌన్, జడ్చర్ల టౌన్ మరియు బాలానగర్ నందు గలరు పోలింగ్ స్టేషన్లను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట డీఎస్పీ మహేష్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



నకిలీ పే యాప్‌తో జాగ్రత్త

- యూపీఐ పేమెంట్ చేస్తున్నారా ? జాగ్రత్త
- నకిలీ పే యాప్ మోసాలతో టకోరా కొట్టిస్తున్న కేటుగాళ్ళు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ మోసగాళ్ళు కొత్త పుంతలు తొక్కుతున్నారు. అందిపుచ్చుకున్న సాంకేతికతను ఆధారంగా చేసుకుని కేటుగాళ్ల మోసాలకు పాల్పడుతున్న ఘటనలు ఈ మధ్యన అనేకం జరుగుతున్నవి. కాదేదీ మోసానికి అనర్హం అన్నట్లు బ్యాంకుల పేరు చెప్పి ఫోన్ కాల్స్ ద్వారా మోసం చేసేవారు ఒకరైతే, ఓటీపీ నెంబర్లతో ఖాతాల్లో డబ్బులు కొల్లగొట్టేవారు మరికొందరు. తాజాగా నకిలీ యూపీఐ పేమెంట్ యాప్ అయిన ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం మొదలగు వాటి రూపంలో రంగంలోకి వచ్చింది. వస్తువు కొన్న తరువాత మీ అక్కౌంటులోకి డబ్బులు వచ్చినట్లే చూపిస్తాయి. కానీ డబ్బులు మాత్రం రావు. ఇది నకిలీ డిజిటల్ పేమెంట్ ఆప్ వ్యవహారంలో జరుగుతున్న వైనం. రాష్ట్రాల సరిహద్దులు దాటి ఈ అక్రమాలు గ్రామ లల్లో కూడా యథే చ్ఛగా సాగు తున్నాయి. సాంకేతికత పెరగడంతో మంచి జరుగు తుందో లేదో తెలియదు కాని, అమాయకులు మాత్రం కేటుగాళ్ళు ఉపయోగించే ఆప్‌ల వల్ల మోసపోక తప్పడంలేదు. మార్కెట్‌లోకి వచ్చిన యాప్‌తో కేటుగాళ్లు డిజిటల్ పేమెంట్ చేస్తున్నట్లు ఖాతాదారుల వద్ద వున్న క్యూ కోడ్‌ను స్కాన్ చేసినట్లే చేసి వారి వద్ద వున్న నకిలీ ఆప్‌లో వారి పేరును ఎడిట్ చేసి ఖాతాదారు పేరు వచ్చేలా నకిలీ ఆప్‌లను ఉపయోగిస్తూంటారు. సూపర్ మార్కెట్, పెట్రోల్ పంపులు, వైన్స్‌లు, మెడికల్ షాపులు మొదలగు వారి నుంచి డబ్బులు కొట్టేస్తూ దర్జాగా భారీ మోసాలకు పాల్పడుతున్నారని పలువురు తెలిపారు.

మోసపోయేది ఇలా

ఖాతాబుక్ లాంటి యాప్స్‌ను ఉపయోగిస్తూ

మార్కెట్ లోకి ఎన్నో రకాల యాప్స్ వచ్చాయి. మనకు రావాల్సిన డబ్బులు కోసం లేదా మనం ఇవ్వాల్సిన డబ్బులు కోసం నిత్యం మనకు గుర్తు చేయడానికి ఖాతా బుక్ అనే యాప్ కూడా ఉంది. ఆ యాప్ లో మనం ఏం నోట్ చేస్తే అది మనకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్స్ రూపంలో పంపిస్తూ ఉంటుంది. టెక్నాలజీపై అవగాహన పెంచుకున్న కేటు గాళ్ళు ఖాతా బుక్‌నే నకిలీ ఫోన్‌పే గా మార్చుకొని భారీ మోసాలకు పాల్పడుతూ లక్షల రూపాయల డబ్బులు కొట్టేస్తూ మనమధ్యే దర్జాగా తిరుగుతున్నారు. ఫోన్ పే ఆప్‌లో బాధితుడి నెంబర్‌ని ఫోన్ పే లో సెర్చ్ చేస్తే బ్యాంక్ అకౌంట్ ఎవరి పేరున వస్తుందో తెలుస్తుంది. అలా బ్యాంకింగ్ నేమ్ తెలిస్తే వెంటనే ఖాతా బుక్ యాప్‌లో ఆ పేరే యాడ్ చేసి అమౌంట్ యాడ్ చేసి రిసీవ్డ్ అని మెసేజ్ ని ట్కైప్ చేసి ఆ వ్యక్తికి పంపిస్తే రిసీవిడ్ అని వస్తుంది. అది కూడా ఫోన్ పే ద్వారా వచ్చినట్టు చూపుడంతో పేమెంట్ ముట్టినట్లు రుజువు అయినట్లు బాధి తులు నమ్మకంతో తేలికగా తీసుకొని ఎంతసేపటికి డబ్బులు తమ ఖాతాలో జమ కాకపోవడంతో మోస పోయామని గ్రహించి లబోదిబో మంటున్నారు.

నిర్ధారించుకున్నాకే లావాదేవిలను పూర్తి చేసుకోవాలి



కొత్త వ్యక్తులు చేసే యూపీఐ పేమెంట్ల పట్ల జాగ్రత్త వహించాలి. నకిలీ యాప్ పేర్లను, బ్యాంక్ అకౌంట్‌ను ఎడిట్ చేసి అచ్చం ఓరిజినల్ పేమెంట్ మాదిరిగానే స్క్రీన్లను సృష్టిస్తూ వారి ఖాతా నుండి డబ్బులు పంపినట్లు చూపి హడావుడి చేస్తారు.ఓపికతో ఒకటికి రెండు సార్లు డబ్బులు మన అకౌంట్‌లో జమ అయినట్లు నిర్ధారించుకున్నాకే మన వస్తువులను లేదా డబ్బులను వారికి ఇవ్వాలి అంతే కాని వారు చెప్పే సర్వర్ ప్రాబ్లమ్, హడావిడిలను నమ్మి పోసపోవద్దు. ఎవ్వరిపైన అనుమానంగా వున్నా, మోసపోయినా వెంటనే 100 కి డయిల్ చేసి ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే మోసగాళ్ళను పట్టుకునే అవకాశం వుంటుంది.

కే. గోవర్ధన్, ఎస్సై ఆఫ్ పోలీస్, అచ్చంపేట.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి



వనపర్తి : బీఆర్ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి, నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలను హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో తెలంగాణ గ్రామాల స్వరూపం మారిందన్నారు. సాగునీరు, తాగునీరు, కరంటు, వైద్యం, ఉపాధి రంగాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. మన ఊరు – మన బడి కార్యక్రమంతో విద్యారంగం రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. కళ్యాణలక్ష్మి, ఆసరా, కేసీఆర్ కిట్ , అమ్మవడి, న్యూట్రిషన్ కిట్ సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచిలా మారాయన్నారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరంటు పథకాలు వ్యవసాయం రూపురేఖలు మార్చాయన్నారు. దేశం మొత్తం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తున్నదన్నారు. కేసీఆర్ జనరంజక పాలనకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ పార్టీకే అధికారం దక్కుతుందన్నారు.

కుంగ్‌ఫూలో విద్యార్థుల ప్రతిభ



ఆత్మకూర్ : చంద్రశేఖర మెమోరియల్ తెలంగాణ స్టేట్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ పోటీలు వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో ఆత్మకూరు విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించినారని కరాటే మాస్టర్ నరేందర్ పేర్కొన్నారు. ఈ పోటీలలో అరవింద్ గోల్డ్ మెడల్ ,గౌరీ శంకర్ సిల్వర్ మెటల్ ,జీవిత గోల్డ్ మెడల్, అనిత సిల్వర్ మెడల్, సాధించారని పేర్కొన్నారు. మెడల్స్ సాధించడం పట్ల విద్యార్థులను అభినందించారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు



వనపర్తి : కేంద్ర ప్రభుత్వ విధానాలు 1979 వలస కార్మిక చట్టం 1996 భావన నిర్మాణ కార్మిక చట్టం 1998 సెస్ చట్టాల పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు జీ. మదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భవన నిర్మాణంలో వాడే ఇసుక,ఇటుక, సిమెంటు, స్టీలు పెయింట్ తదితర ముడిసరుకుల ధరలను నియంత్రించాలని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ లను నిర్మాణ కార్మికులకు వెంటనే ఇవ్వాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని బోర్డు నిధుల దుబారాలను అరికట్టాలన్నారు. వెల్ఫేర్‌బోర్డులో పేరు నమోదుకు రేషన్ కార్డులో తప్పకుండా ఉండాలని నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షులు పుట్ట అంజనేయులు , భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, వనపర్తిటౌన్ కార్యదర్శి రాబర్ట్ కే వెంకటయ్య , వసంత్ కుమార్, చెన్నారం శ్రీను, ఖాదర్ పాషా , బాలయ్య నారాయణ , సతీష్ గౌడు, కే నాయుడు, శ్రీను, రాములు పాల్గొన్నారు.

ఆత్మకూరు : చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, అమరచిత మండల అధ్యక్షుడు శంకర్‌లు కోరారు. ఆదివారం మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో చలోఢిల్లీ కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న జరుగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నరసింహ, మోహన్ సుబ్బన్న ,గోవిందు కురుమన్న , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను ఎండగట్టాలి : కేవీపీఎస్



వనపర్తి : బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ అభిప్రాయపడ్డారు. ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా స్థాయి వర్క్ షాప్ స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంధం భగత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దళిత వ్యతిరేక సామాజిక ఆర్థిక విధానాలకు నిరసనగా ఈ నెల 14వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వచ్చే నెల మహనీయుల జయంతిల మాసంలో భారత రాజ్యాంగాన్ని... రిజర్వేషన్ లను... ప్రభుత్వ రంగ సంస్థల పరి రక్షణ కై జిల్లా వ్యాప్తంగా పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను... రక్త దానం... సేవా కార్యక్రమాలు... జాతరలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం.. మనుస్మృతి ప్రమాదకరం గురించి విస్తృతంగా ప్రజల లోకి తీసుకు పోవాలని అన్నారు. కార్య క్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వెంకట రాములు , జిల్లా ఉపాధ్యక్షులు గంధం గట్టన్న, సహాయ కార్యదర్శి రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు బీసన్న భక్త రాజు, నరసింహ, మల్లేష్ , శరత్ , నారాయణ, శివ ,నాయకులు పాల్గొన్నారు.

మహిళా ప్రజాప్రతినిధులకు స్ఫూర్తి కావాలి

వనపర్తి : జనగామ జిల్లా ధర్మసాగర్ మండలం జానకిపురం సర్పంచ్ నవ్య ధైర్యం మహిళలు, మహిళా ప్రజాప్రతినిధులకు స్ఫూర్తి కావాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కేతేపల్లి మాజీ సర్పంచ్ పీ. కళావతమ్మ ప్రశంసించారు.ఆదివారం వనపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ.. వాంఛ తీర్చాలని వేధించి, ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్యే తో క్షమాపణ చెప్పించటమే కాకుండా గ్రామ అభివృద్ధికి రూ.25 లక్షలు సాధించారన్నారు. జరిగిన అన్యాయాన్ని ధైర్యం ఎదుర్కోవటం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు.

అనుచిత వ్యాఖ్యలకు ఖండన

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మహిళలను బీజేపీని గౌరవిస్తుందంటూనే ఈ అనుచిత వ్యాఖ్యలు ఏమిటని ప్రశ్నించారు.

చెరువులకు పూర్వ వైభవం..

- టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్



వనపర్తి : మిషన్ కాకతీయతో చెరువులకు గురువు వైభవం వచ్చిందని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. మిషన్ కాకతీయ పథకం ప్రారంభించి ఎనిమిదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని నల్లచెరువు, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పరుకోన్ చెరువులో సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలుపుతూ వనపర్తి జిల్లా అధ్యక్షులు , మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు ఆదివారంసాయంత్రం చెరువునీటిలో దీపాలు వదిలి, కొవ్వొత్తులు వెలిగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముందు చూపుతో చెరువులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. సరిగ్గా ఎనిమిదేళ్ల క్రితం రాష్ట్రం ఏర్పడే నాటికి సాగునీటికే కాదు తాగునీటికి కటకటే ఉండేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితులలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనిమిదేళ్ల క్రితం ఇదే రోజున మిషన్ కాకతీయ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ చిన్న నీటిపారుదల వ్యవస్థకు గుండెకాయలైన చెరువులు, కుంటలకు పూర్వవైభవం తీసుకువచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ సర్పంచ్ వినిలా రాణి కుర్మయ్య, ఉప సర్పంచ్ చీర్ల సాగర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ వెంకట్ స్వామి, గ్రామ అధ్యక్షులు మహేష్ గౌడ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్, నాయకులు గొడుగు సత్యనారాయణ, పరుషరం యాదవ్,గుంటి వెంకటేష్, తెలుగు కృష్ణయ్య శటమొని సూరయ్య, కేశపగ శ్రీనివాసులు, నాగాషేషి, తిరుపతయ్యా, పిల్లికొండ్ల కురుమాన్న, బాలయ్య, మేకల బాలస్వామి పాల్గొన్నారు.

ఉర్సులో చాదర్ సమర్పణ

ఆత్మకూరు : ఉర్సులో భాగంగా రాజమౌళి కమిటీ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలో రాజవల్లి412 కాంగ్రెస్ నాయకులు చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ , వాకిటి శ్రీహరి, రహమతుల్లా, ఆయూబ్ ఖాన్, నరసింహులు, అరుణ్, తౌఫిక్, హనుమంతు నాయక్ , విష్ణు , వెంకటేష్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





వనపర్తి : సోమవారం నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిం చనున్న మహబూబ్నగర్,రంగారెడ్డి–హైదరాబాద్ ఉపాధ్యా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉద యం ఆర్. డీ. ఓ.కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని దగ్గరుండి పర్యవే క్షించారు. ఉదయం ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. అనంతరం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్ ద్వారా తుది విడత శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయా పోలింగ్ స్టేషన్ ల వారిగా పోలింగ్ మెటీరియల్, పోస్టల్ బ్యాలెట్ తదితర మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఓటర్లకు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 7 పోలింగ్ కేంద్రాలు 5 రూట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. 7 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పోలింగ్ సిబ్బంది, వెబ్ క్యాస్టర్,మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరియాల్ అధికారులు, నోడల్ అధికారులు,పోలీస్ సిబ్బందిని ఎంపిక చేసి విధులు కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహ ణకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బందికి గాని ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు పేర్కొన్నారు. మెటీరియల్ తీసుకున్న తర్వాత రూట్ల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని సాయంత్రం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని రేపు ఉదయాన్నే 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ బాక్స్ లను హైదరాబాద్ లోని రిసిప్షన్ సెంటర్ కు చేరవేసి అప్పగించే విధంగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలో భాలకు, భయ భ్రాంతులకు గురి కాకుండా నిర్భయంగా తమ ఓటుహక్కును వినియో గించు కోవాలని పిలువు నిచ్చారు. ఆదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు గోపాల్,ఆర్.డీ.ఓ పద్మావతి, జిల్లా అధికారులు సెక్టోరియాల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, పీ.ఓలు,ఏ.పీ.ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు
- చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
- సమస్యల సాధనకు ఉద్యమించాలి
- ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి



పానగల్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను అములు చేయాలని మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి , ఐద్వా మహిళా సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి డిమాండ్ చేశారు . వనపర్తి జిల్లా కేంద్రంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండ్రోజుల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహి ళలను చైతన్యవంతం చేయడానికి ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. బీజేపీ పాలనలో మహిళ లకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు,హత్యలను అరికట్టడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.నిత్యావసర ధరలు, గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగిపోయా యని పేర్కొన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయలేదని, సంక్షేమ పథకాలు అమలులో అలస త్వం వహిస్తుందని ఆరోపించారు.కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు ఇస్తూ.. పేదలకు ఎలాంటి సబ్సిడీలు అందించడంలేదని వాపోయారు.మతోన్మాదం పేరుతో చిచ్చుపెట్టి దేశాన్ని నాశనం చేస్తుందే.. తప్పా పేద ప్రజలు, మహిళలు, కార్మికులకు చేసింది ఏమీ లేదని ఎద్దేవాచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళాసంఘం జిల్లా సహాయ కార్య దర్శి సాయిలీల, జిల్లా కమిటీ సభ్యురాలు రాణి, రేణుక , చిట్టెమ్మ , కవిత ,మం జుల, బుచ్చమ్మ, గాయత్రి, గంధం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్



వనపర్తి రూరల్ : ఎంఎల్‌సీ కవితపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బీ ఆర్ఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రా జీవ్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దహ నం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గ ట్టు యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్‌లు మాట్లాడుతూ మహిళలను కించపర్చేవిధంగా మా ట్లాడడం తగదన్నారు. వెంటనే మాటలను బేష రతుగా వాపస్ తీసుకొని మహిళలు, కవితకు క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిచో మహిళలు తిరుగుబాటు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉంగ్లం అలోఖ్య తిర్మల్ ఖైరన్, జంపన్న, ఉదరీ గోపాల్, ప్రేమ నాథ్, నాగన్న బండార్ కృష్ణ, బాషానాయక్, నక్క రాములు, కోళ్ల వెంకటేష్, విజయ కుమార్, జాత్రు నాయక్, గంధం, పరం జ్యోతి, ఆవుల రమేష్, నీలస్వామి, ఉంగ్లం తిర్మల్, జోయెబ్, గిరి, మధులత, ప్రమీల, సుజాత సాయి లీల, కవిత, కొమ్ము లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం..

ఆత్మకూరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ టీఆర్ఎస్ నాయకులు కవితపై చేసిన అనుచితవ్యాఖ్యలకు నిరసనగాబీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలోని గాంధీ చౌక్‌లో బండి సంజ య్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాటా్లడు తూ.. రాష్ట్రంలో మున్సిపాలిటీలో మహి ళలకు రిజర్వేషన్ కలదని అదేవిధంగా మహిళలు చైర్మన్లుగా ఎంపిక కావడం జరిగిందని కవి తపై చేసిన అను చిత వ్యాక్యలపై క్షమాపణ చెప్పాలన్నారు. బండి సంజయ్ స్త్రీలను గౌరవించాలని హితవు పలికారు. బీజేపీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కొల్లగొట్టేందుకు కు ట్ర చేస్తున్నారన్నారు. మహిళలను కించపరచడం సమంజసం కాదని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్,కౌన్సి లర్లు రామ కృష్ణ,పోషన్న, చెన్నయ్య, యాదమ్మ ,మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, మండల పరిషత్ అధ్యక్షుడు బం గారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కోటేశ్వర్, సింగిల్ విండో చైర్మన్లు గాడి కృష్ణమూర్తి, లక్ష్మి కాంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు గడ్డమీద శ్రీనివాసులు, కర్రె శ్రీను, రవీందర్, రియాజ్ అలీ, కిషోర్ పాల్గొన్నారు.

అరెస్టు చేయాలి..

పెద్దమందడి : ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దమందడిలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి బీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ చట్టాన్ని గౌరవిస్తూ ఈడీ విచారణకు సహక రిస్తున్న ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్న బండిసంజయ్ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే తెలం గాణలో బీజేపీ నాయకులు తిరగరని హెచ్చరించారు. బీజేపీ పెడుతున్న అక్రమ కేసులకు అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ కుమార్‌యాదవ్, బీఆంఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మదిగట్ల మాజీ ఎంపీటీసీ సత్యారెడ్డి, పల్లె సత్యనారాయణ, సేనపతి, కృపనందంగౌడ్, సుఖేందర్‌రెడ్డి, గట్టుఖానాపురం సర్పంచ్ కోట్ల వెంకటేష్, పురుషోత్తంరెడ్డి, కొన్నూర్ శ్రీనివాస్‌రెడ్డి, వెల్టూరు గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు చిన్న రఘువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సిద్దయ్య, భీంరెడ్డి, లక్ష్మణ్ గౌడ్ , వివిధ గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు , ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ : మాజీమంత్రి



పెబ్బేరు : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేయబోయే పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే విధంగా , భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలకు రాహుల్ గాంధీ చెప్పబోయే హామీలను ప్రతి గడపకు చేర్చడం కోసం తలపెట్టిన పాదయాత్ర పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. డాక్టర్ జీ. చిన్నారెడ్డి మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్. మహాపాదయాత్రను ఆదివారం బున్యదిపురం, రంగాపురం, రాంపురం,తోమలపల్లి, శాఖపూర్,కొత్తురు, కంచిరావుపల్లి, తండా గ్రామాల విధిగా యాత్ర పెద్దఎత్తున సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ నిత్యావసర ధరల ధరలు తగ్గిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, టౌన్ ప్రెసిడెంట్ కారపాకుల వెంక్రటాములు, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ , వనపర్తి పట్టణ ప్రెసిడెంట్ చీర్ల చందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, నరేందర్ కోండరెడ్డి, ఖతాలు చిన్నోడు శ్రీకాంత్ ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, జీ. ప్రవీణ్, దిలీప్ చరణ్ ఈశ్వర్ రెడ్డి, గురువారెడ్డి , పురుషోత్తం, రామకృష్ణ , మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ మన్యం శ్రీనివాస్ యాదవ్, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



పెద్దమందడి : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపస్‌లో పెద్దమందడి బీఆర్ఎస్ దళిత నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చిన్న శస్త్ర చికిత్స చేయించుకొని రావడంతో మంత్రిని కలిసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొందరగా ఆరోగ్యం నుంచి కోలుకొని నియోజకవర్గం ప్రజల మధ్యలకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివశంకర్, మోజర్ల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు సతీష్, మల్లికార్జున్. నారాయణ పాల్గొన్నారు.

యాత్ర విజయవంతం కావాలి : ఎమ్మెల్యే

ఆత్మకూరు : రంజాన్ సందర్భంగా సాక్షి విలేకరి మహమ్మద్ రఫీ దంపతులు వెళ్తున్న హజ్ యాత్ర విజయవంతం కావాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం పట్టణంలోని జీఎం గార్డెన్లో ప్రజాప్రతినిధులకు, ప్రముఖులకు సాక్షి ప్రతినిధి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై దంపతులను సత్కరించారు. వారి ప్రయాణం సాఫీగా జరగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కౌన్సిలర్లు రామకృష్ణ, చిన్నయ్య, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు బం గారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, విష్ణు వర్ధన్‌రెడ్డి ,గాడి కృష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



వనపర్తి రూరల్ : పెద్దమందడి మండలం అనకైపల్లి గ్రామ పంచాయతీ గౌరయికుంట తండాకు చెందిన 12మంది మాజీ మంత్రివర్యులు, ఏఐసీసీ కార్యదర్శి , టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఎస్టీ సెల్ జిల్లా నాయకులు బీక్యా నాయక్ అధ్వర్యంలో వార్డు సభ్యుడు విజయ్‌నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీక్యా నాయక్ మట్లాడుతూ మార్పు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ హయాంలో గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు వెలిశాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధి జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు , వనపర్తి పట్టణ ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ బొంబాయి మన్యంకొండ , వనపర్తి జిల్లా ఎన్ ఎస్‌యూఐ అధ్యక్షుడు రోహిత్ ,గోపాల్ పేట మండలం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి , వనపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నర్సింహ , దిలీప్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లకు వత్తాసు పలకడం సిగ్గుచేటు

- బీసీ పొలిటికల్ జేఏసీ రాచాల యుగంధర్ గౌడ్



కొత్తకోట : ఖనిజ సంపదను కాంట్రాక్టర్లకు దోచిపెట్టేలా అధికా రులు వ్యవహ రించడం సిగ్గుచేటని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. ఆది వారం కొత్తకోట మండల కేంద్ర ంలో అమడబాకుల గ్రామ స్తులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమడబాకుల గ్రామం పులిగుట్టలో పలుగురాళ్ల తవ్వకాలకు సంబంధించి లీజు అయిపోయిన తర్వాత కూడా కాంట్రాక్టర్లు అక్రమంగా తవ్వడానికి వస్తే అనుమతి పత్రాలు చూపండని అడిగిన గ్రామ స్తులపై కాంట్రాక్టరు ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేయడమే కాకుండా గ్రామంలో లేనటువంటి కృష్ణయ్యపై కేసు పెట్టడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ఒకే రోజులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు మనిగిళ్ల గ్రామానికి చెందిన బాధితుడు శివయాదవ్ ఇచ్చిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. వనపర్తి ఆర్డీవో చర్చల పేరిట కాంట్రాక్టర్లను గ్రామస్తులను పిలిచి పులిగుట్ట తవ్వకాలకు సహకరించాలని గ్రామస్తులను కోరడం విడ్డూరంగా ఉందని, నిజంగా అనుమతులు ఉంటే అనుమతి పత్రాలు చూపించకుండా పోలీసులతో భయపెట్టించాల్సిన అవసరం లేదన్నారు. పులిగుట్టపై జాతీయ బీసీ కమి షన్లో కూడా ఫిర్యాదు చేశా మని త్వర లో జిల్లా అధికారులు ఢిల్లీకి తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు. మైనింగ్ లీజు ముగిసిన తరువాత గ్రామ కమిటీ తీర్మానం లేకుండా రెన్యూ వల్ అయ్యే ప్రసక్తే లేదన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సర్టిఫికెట్ కూడా లేదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పులిగుట్టపై అక్రమంగా తవ్వకాలకు ప్రయత్నిస్తున్న కాంట్రాక్టర్లపై , వారికి సహకరిస్తున్న అధికా రులపై చర్యలు తీసుకొని ఖనిజ సంపదను రక్షించాలని కోరారు.లేనిపక్షంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బీసీ పొలిటికల్ జేఏసీ మండల కన్వీనర్ అంజన్న యాదవ్, మదనా పురం మండల కన్వీనర్ మహేందర్ నాయుడు అడ్డాకుల మండల కన్వీనర్ శేఖర్‌గౌడ్, అమడబాకుల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాము యాదవ్, సురేంద్ర చారి, ప్రకాష్ శెట్టి, బాలరాజు, చంద్ర శేఖర్, కురుమూర్తి, సాయి, రామాంజనేయులు, కృష్ణ మోహన్, గణేష్, భాస్కర్, బాలు, శివ, కావలి రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
సోమవారం 13 మార్చి 2023



రైతన్నల కడుపు నింపేందుకు సహకారిస్తా

• జిబిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ గువ్వల అమల



నవతెలంగాణ- అచ్చంపేట

రైతన్నల కడుపు నింపేందుకు నావంతు సహకారం అందిస్తున్నట్టు జిబిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ గువ్వల అమల తెలిపారు. ఆదివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జిబిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...మార్కెట్ లో రైతులేవరు ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. వేరుశనగ పంట రైతన్నలు మార్కెట్ కి వచ్చే పూర్తి కాలం దాదాపు రెండు నెలలు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహా గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బలుస అరుణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మునిసిపల్ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ శేఖర్ రెడ్డి అకస్మిక మృతి

నవతెలంగాణ- తెలకపల్లి



మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిలుక శేఖర్ రెడ్డి(45) తెలకపల్లి గ్రామంలోని తన స్వగృహములో ఆదివారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న జిల్లా మండల పాత్రికేయ సోదరులు, ప్రజా ప్రతినిధులు గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు ఆయన మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో నెహ్రూ చౌరస్తా లో శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సీనియర్ పాత్రికేయుని మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మండల పాత్రికేయ సోదరులు పాల్గొన్నారు

నేడు గురుకుల పాఠశాల సందర్శన

నవతెలంగాణ- అచ్చంపేట

అమ్రాబాద్ మండలం పరిధిలోని మన్ననూరు గురుకుల పాఠశాలలో విద్యార్థిని నిఖిత మృతి చెందింది. విద్యార్థిని నిఖిత మరణంపై వివరాలు తెలుసుకోవడానికి సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మన్ననూరు గ్రామానికి వస్తున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇంచార్జి సౌటా కాసిం మాదిగ ఆదివారం ఒక ప్రటనలో తెలిపారు. ఎంఎస్ఎఫ్, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

• గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కె సాయిలత



• పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ - తెలకపల్లి

ఈనెల 15 నుంచి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల కేంద్రంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కొండపనేని సాయి లత ఆదివారం తెలిపారు. ఈ పరీక్ష సెంటర్లో మొత్తం తెలకపల్లి మండల కేంద్రంలోని నాలుగు ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వారు తెలిపారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల జూనియర్ కళాశాల, కేజీబీవీ కళాశాల, మహాత్మ జ్యోతిబాపూలే బాలుర జూనియర్ కళాశాల, ఆర్ జి రెడ్డి సహకార జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 334, ద్వితీయ సంవత్సరం 319 మంది విద్యార్థులకు 1 డిపార్మెంట్ అధికారి, 14 మంది ఇన్విజిలేటర్లను 14 పరీక్ష గదులను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని వారు తెలిపారు పరీక్ష జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వి ప్రదీప్ కుమార్, పోలీసు అధికారుల సహకారం తీసుకోనున్నట్లు వారు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు విధిగా సమయానికి పరీక్ష సెంటర్ కు చేరుకోవాలని వారు సూచించారు. విద్యార్థులు పరీక్షకు వచ్చేటప్పుడు హాల్ టికెట్ తప్ప ఇలాంటి ఎలక్ట్రానిక్ , సెల్ ఫోన్స్, బుక్స్ లాంటివి తీసుకురావద్దని వారు తెలిపారు.

నేడు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ - తిమ్మాజిపేట

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై నేడు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి రావాలని గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి పొట్ట మహిపల్ అన్నారు. ఆదివారం మండలంలోని మర్రికల్ గ్రామపంచాయతీ కార్మికుల సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొట్ట మహిపాల్ మాట్లాడుతూ గత మూడు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంలో గ్రామపంచాయతీ కార్మికులు చాలా ఆవేదనగా ఉన్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో పూటగడమే కష్టంగా ఉన్నటువంటి రోజుల్లో వచ్చే జీతం నెల నెలకు రాకుండగా నెలలతరబడి రాకపోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని అలాగే కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈనెల 13న జిల్లా కార్యాలయం దగ్గర ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ కృష్ణయ్య రామస్వామి జయమ్మ రాజు రాములు తదితరులు పాల్గొన్నారు.

మార్టును సందర్శించిన డీసీసీబీ చైర్మన్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మార్టును యాదాద్రి భువనగిరి డిసిసిబి చైర్మన్ మల్లేశం ఆదివారం సందర్శించి నిత్యవసర సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్టులో సరుకులకు సంబంధించిన పలు విషయాలను వివరాలను సీఈఓ నరేష్ ను అడిగి తెలుసుకున్నారు. జియో మార్టు కు అనుసంధానం చేసిన విషయాన్ని వినియోగదారుడికి ఇంటికే సరుకులు అందిస్తున్న పూర్తి వివరాలను సిబ్బంది ఆయనకు వివరించారు. సూపర్ మార్కెట్ విధివిధానాలపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. సీఈఓ వెంకట్ రెడ్డి ఉన్నారు.

ఏకగ్రీవ పంచాయతీలకు అందని నజరానా...!

• మూడేళ్లుగా సర్పంచులు ఎదురుచూపులు



నవతెలంగాణ- అచ్చంపేట

నాగర్ కర్నూలు జిల్లాలో 461 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 70 గ్రామపంచాయతీలకు సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఉద్దేశంతో ఎన్నికలు లేకుండా గ్రామస్తులందరూ చర్చించుకుని ఏకగ్రీవమైతే ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇస్తుందని పెద్దలతో సమక్షించి ఏకగ్రీవం చేసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులతో గ్రామంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవచ్చని ఉద్దేశంతో ఏకగ్రీవం చేసుకున్నా గ్రామస్తులకు నిరాశ మిగిలిందని చెప్పవచ్చు. నిధుల కోసం ఎదురుచూస్తూ.. ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు , సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గ్రామపంచాయతీకి రూ.10 లక్షల చొప్పున 70 పంచాయతీకు రూ.7 కోట్ల రూపాయలు జిల్లాలోని ఏకగ్రీవ పంచాయతీలకు రావాల్సి ఉంది..జిల్లా పంచాయతీ అధికారులు మాత్రం గత మూడేళ్లుగా నిధులు వస్తాయంటూ చెప్పుతున్నారు. ప్రభుత్వం కొత్తగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. చాలా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలు అంగన్ వాడీ సెంటర్లలో, పాఠశాలలలో నిర్వహిస్తున్నారు. కొత్త భవనాలు లేకపోవడంతో గ్రామపంచాయతీ రిజిస్టర్లు భద్రపరచడం కూడా సమస్యగా మారిందని సర్పంచులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు ఇవ్వక పోగా...గ్రామపంచాయతీలకు సంబంధించిన జిల్లా పంచాయతి అధికారుల ద్వారా నిధులను దారి మళ్ళించారని విమర్శలు ఉన్నాయి. ఆదేవిధంగా జిల్లాలో కార్యదర్శుల డిజిటల్ కి (సంతకం) కంప్యూటర్ అపరెటర్ వద్ద ఉంటు న్నాయి.దీన్ని అసరగా చేసుకున్నా అపరెటర్లు పంచాయతీ నిధులను సొంత ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకుంటున్నారని తెలుస్తుంది.

మూడేళ్ల క్రితం గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా గ్రామపంచాయతీలకు సర్పంచ్ లను ఎన్నుకున్న గ్రామపంచాయతిలకు ప్రోత్సాహ నిధులు కేటాయిస్తామని ప్రకటించింది.. మూడేళ్లు గడుస్తున్నా ప్రోత్సాహక నిధుల కోసం సర్పంచులు ఎదురుచూస్తున్నారు.. గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైతే ప్రోత్సాహం కింద ఒక్కొక్క గ్రామపంచాయతి కి రూ.10 లక్షలు మంజూరు చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది..

నిరాశతో ఉన్నాము



ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే ప్రకటించిన ప్రోత్సా నిధులు 10 లక్షలు మంజూరు. చేయాలి. కొత్తగా ఏర్పాటు అయిన గ్రామపంచాయతీలకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగ పడతాయి. గ్రామాన్ని అభివృద్ధి చేసుకో వచ్చని ఉద్దేశంతో గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిధులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

దేశ్యానాయక్ సర్పంచ్, నర్సాపల్లి.

నిధులు రాలేదు



ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలకు రూ. 10. లక్షలు ఇస్తామని ప్రకటించింది. కానీ నిధులు మంజూరు కాలేదు. ప్రభుత్వ నిధులు మంజూరు చేయగానే జమచెస్తా

కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

• జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించ నున్న మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నాగర్ కర్నూల్ జిల్లాలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక జడ్పి హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఉదయము ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. అనంతరం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్ ద్వారా తుది విడత శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయా పోలింగ్ స్టేషన్ ల వారిగా పోలింగ్ మెటీరియల్, పోస్టల్ బ్యాలెట్ తదితర మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 1822 ఉపాధ్యాయ ఓటర్లకు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 14 పోలింగ్ కేంద్రాలు 6 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు, పోలిస్ సిబ్బందిని ఎంపిక చేసి విధులు కేటాయించినట్లు తెలియజేశారు.ఎన్నికల నిర్వహణకు 120 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిబ్బందికి గాని ఓటర్లకు గాని ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు తెలియజేసారు. మెటీరియల్ తీసుకున్న తర్వాత రూట్ల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని సాయంత్రం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని రేపు ఉదయాన్నే 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు



నిర్వహించి ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ బాక్స్ లను హైదరాబాద్ లోని రిసిప్షన్ సెంటర్ కు చేరవేసి అప్పగించే విధంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, భయ భ్రాంతులకు గురికాకుండా తమ ఓటును నిర్భయంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ మను చౌదరి, ఆదనపు కలెక్టర్ రెవెన్యూ మోతిలాల్, ఆర్‌డిఓ లు, మైక్రో అబ్జర్వర్లు, పిఓలు, ఏపిఓ లు తదితరులు పాల్గొన్నారు.





మధురానగర్‌లో వేపవృక్షాలు నరికివేత ?

• అనుమతులు లేకుండా వృక్షాలను విక్రయించుకున్న అక్రమార్కులు
• చెట్లను విక్రయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ వాసుల డిమాండ్



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా భారీ వేపవృక్షాలను నరికివేసి విక్రయించుకున్న సంఘటన పట్టణంలోని మధురానగర్ కాలనీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని మధురనగర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ వేప వృక్షాలను నరికి వేశారు. మధురానగర్ లో ప్రభుత్వ నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టగా అభివృద్ధి పనుల పేరిట గుట్టుచప్పుడు కాకుండా గిరిజన భవనం వద్ద, పెట్రోల్ బంకు ఎదురుగా , శ్రీరామ్ ఇంటి వద్ద భారీ ఆరు వేప వృక్షాలను నరికివేసి వేశారు. తెలంగాణ ప్రభుత్వం హరితహారం పేరుతో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి ప్రకృతిని కాపా డుటకు అనేక చర్యలు తీసుకుంటుంటే కొందరు అక్ర మార్కులు డబ్బులకు ఆశపడి ఎవరి అనుమతి లేకుండా భారీ వేపవృక్షాలను అచ్చంపేట నడి బొడ్డున నరికివేసి విక్రయించుకోవడం చర్చనీ యాంశంగా మారింది.

అభివృద్ధి పనులకు చెట్లు అడ్డుగా ఉంటే నిబంధనల మేరకు అటవీ శాఖ అను మతులు తీసుకొని మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో టెండర్ వేసి అట్టి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. కానీ కొందరు ఎవరి అనుమతులు లేకుండా అటవీశాఖ, మున్సిపల్ శాఖకు తెలియకుండా రాత్రికి రాత్రే చెట్లను నరికి వేయడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపల్ అధికారులకు తెలియ కుండానే పట్టణంలో భారీ వృక్షాలను నరికివేసి గుట్టు చప్పుడు కాకుండా విక్రయిం చుకోవడం పట్ల అటవీశాఖ అధికారులు నిబంధనల మేరకు విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం చెట్లను కాపాడుతుంటే కొందరు అక్రమార్కులు డబ్బులకు ఆశపడి చివరికి రాత్రికి రాత్రే పట్టణంలో భారీ చెట్లను విక్రయిం చుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే ఇందులో అటవీ శాఖ అధికారుల హస్తం కూడా ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలో భారీ వృక్షాలను నరికివేసి రోజులు గడిచిన పట్టించుకోకపోవడంపై అటవీ శాఖ అధికారుల పనితీరుపై ప్రజలు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు. ఫారెస్ట్ లో చిన్న పాటి చెట్టును నరికి వేస్తేనే అట్టి వారిపై కేసులు నమోదు చేసి హంగామా చేసే అటవీశాఖ అధికారులు పట్టణంలోనీ మధురానగర్ లో భారీ వృక్షాలను నరికివేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అటవీ శాఖ అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అనుమతి లేకుండా పట్టణంలో చెట్లను నరికిన వారిపై మున్సిపల్ చట్టం పరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకు కేసు ఫైల్ చేయించలేదని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, అటవీ శాఖ అధికారుల వైఫల్యాల మేరకే పట్టణంలో భారీ వృక్షాలను నరికివేసి విక్రయించుకుంటున్న పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు అటవీశాఖ అధికారులు విచారణ జరిపి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి వ్యక్తి సహకార గుణం పెంపొందించుకోవాలి



నవతెలంగాణ- తెలకపల్లి

ప్రతి వ్యక్తి సహకార సేవా గుణాలను పెంపొందించుకోవాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని మత్స్యకారుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయపడుతూ కలిసిమెలిసి ఐకమత్యంగా ఉండాలని కోరారు అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, ఉప సర్పంచ్ కృష్ణయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ ఏం యాదయ్య, మత్స్య కారుల సంఘం నాయకులు బి నరసింహ, బాలయ్య, బి.సత్యనారాయణ, మల్లేశు, స్వామి సొంటె శ్రీను, బంధువులు కుల సంఘం కుటుంబ సభ్యులు, బి ఆర్ ఎస్ మండల గ్రామ నాయకులు మహిళలు పాల్గొన్నారు

కరాటే పోటీల్లో కందనూలు విద్యార్థులు ప్రతిభ



నవతెలంగాణ- కందనూలు

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల లో నిర్వహించిన ఓపెన్ సౌత్ ఇండియా కరాటే పోటీల్లో ఆదివారం కందనూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించడం జరిగింది కటాస్ విభాగంలో సిరి గోల్డ్ మెడల్ . అక్షిత గోల్డ్ మెడల్. బి సాయి భార్గవి బ్రౌన్స్ మెడల్. . గౌతమ్ గోల్డ్ మెడల్ . ధను ంజయ్ సిల్వర్ మెడల్. విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్ సాధించారు. విద్యార్థులు వీరనారి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నారు .గెలుపొందిన విద్యార్థులకు. మాస్టర్ రవికుమార్. విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

• భారత జాగృతి, అచ్చంపేట నియోజక వర్గ టీజేఎస్ఎఫ్ అధ్యక్షులు చారగొండ సత్యం

నవతెలంగాణ -అచ్చంపేట రూరల్



ఎమ్మెల్సీ కవితకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని భారత జాగృతి, అచ్చంపేట నియోజక వర్గ టీజేఎస్ఎఫ్ అధ్యక్షులు చారగొండ సత్యం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అచ్చంపేట నియో జక వర్గ టీజేఎస్ఎఫ్ కార్యాల యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట కవిత పట్ల తెలం గాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఖబర్దార్ బండి సంజయ్, నోటి కి ఏది వస్తే అది మాట్లాడడం సమంజసం కాదన్నారు. తెలంగాణలో భారత జాగృతి మహిళలు తలుచుకుంటే నీవు ఒక్కరోజు కూడా ఎక్కడ తిరగలేవని హెచ్చరించారు. మహిళల శక్తి సామర్థ్యాలను తక్కువ అంచనా వేయవద్దని, ఒక మహిళ అని కూడా చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అరెస్టు చేయకపోతే ముద్దు పెట్టు కుంటారా అని అనడం ఏ సంస్కృతికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఒక పార్లమెంటు సభ్యుడిగా ఉంటూ జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి మహిళలను ఇష్టానుసారంగా అసభ్య పదజాలంతో దూషించడం పట్ల, మహిళల పట్ల బీజేపీకి ఉన్న సంస్కారమేంటో బహిర్గతమవుతుందన్నారు. నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే హైదరాబాద్ చార్మినార్ వద్ద నువ్వు రా, కవితక్క వస్తుంది అని సవాల్ విసిరారు. మీడియాలో ఇష్టానుసారంగా మచ్చలేని నాయకురాలిని మసిబూసి మారేడు కాయ చేస్తూ అబండాలు వేస్తే భారత జాగృతి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామ రోడ్డును బీటీ రోడ్డుగా మారుస్తున్న పనులను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదివారం చిన్న పొర్ల గ్రామానికి వచ్చి రోడ్డుపై జరిగే బీటీ రోడ్డు పనులను పరిశీ లించారు. గ్రామ రోడ్డు బీటీ రోడ్డుగా వేయించడం పట్ల మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి గ్రామస్తులు కృత జ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా బీఆర్ఎస్ గ్రామ నాయకులు ఎస్ ఎంషకీల్ ఈర్షత్ భాస్కర్ జీప సలీం, గ్రామస్తులు జావీద్, పేట నరసింహ,రఘు.గ్రామస్తుల ం పాల్గొన్నారు.